**Total No. of Printed Pages : 32**
ముద్రించిన మొత్తం పేజీలు : 32

**BOOKLET**
బుక్‌లెట్
**B**

Hall Ticket No. / హాల్ టికెట్ నెంబరు

Sign. of the Invigilator / పర్యవేక్షకుని సంతకం

# TET-111-EM/TM

**Time : 2 hours 30 min.**
**సమయం: 2 గం॥ 30 ని॥లు :**

**Max. Marks : 150**
**గరిష్ఠ మార్కులు : 150**

***Instructions to the candidates* / అభ్యర్థులకు సూచనలు :**

1. Write your Hall Ticket Number in the box provided at the left side of the booklet immediately after receiving the Test Booklet.
   పరీక్షా బుక్‌లెట్‌ను తీసుకొన్న వెంటనే బుక్‌లెట్ ఎడమవైపు భాగంలో ఉన్న బాక్సులో మీ హాల్ టికెట్ నెంబరు రాయాలి.
2. Check whether the Test Booklet contains as many pages as are printed on the top of this page.
   ఈ పేజీ పైభాగంలో ముద్రించిన విధంగా పరీక్షా బుక్‌లెట్‌లో అన్ని పేజీలు ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలి.
3. Check whether all the pages are printed in sequence properly. Do not remove any pages from the Test Booklet.
   పరీక్షా బుక్‌లెట్‌లోని అన్ని పేజీల్లో ముద్రణ వరుస క్రమంలో సరిగా ఉందో లేదో సరి చూసుకోవాలి. పరీక్షా బుక్‌లెట్‌లోని ఏ ఒక్క పేజీని తీసివేయకూడదు.
4. Indicate your answers on the given **OMR** answer sheet only. Read the instructions given on both sides of the **OMR** answer sheet and follow them accordingly. *Do **not** write the answers in the Test Booklet.*
   మీ సమాధానాలు ఇచ్చిన **OMR** సమాధాన పత్రంలోనే గుర్తించాలి. **OMR** సమాధాన పత్రానికి ఇరువైపులా ఇచ్చిన సూచనలను చదివి తదనుగుణంగా పాటించాలి. పరీక్షా బుక్‌లెట్‌లో సమాధానాలు రాయకూడదు.
5. This Test Booklet consists of **150** multiple choice questions. Answer **all** the questions. Each question carries **one (1)** mark only.
   ఈ పరీక్షా బుక్‌లెట్‌లో **150** బహుళైచ్ఛిక ప్రశ్నలున్నాయి. **అన్ని** ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలి. ప్రతి ప్రశ్నకు **ఒక** మార్కు **(1)** మాత్రమే ఉంటుంది.
6. Do **not** do any **rough work** in the Test Booklet. Use only the white paper provided at the end of the question booklet for rough work.
   పరీక్షా బుక్‌లెట్‌లో ఎలాంటి చిత్తు పని చేయకూడదు. పరీక్షా బుక్‌లెట్ చివరలో ఇచ్చిన తెల్ల కాగితాన్ని మాత్రమే చిత్తు పనికై వినియోగించాలి.
7. After completion of the examination, hand-over the **OMR** answer sheet to the Hall Superintendent without fail.
   పరీక్ష పూర్తి అయిన వెంటనే **OMR** సమాధాన పత్రాన్ని హాలు సూపరింటెండెంట్‌కు తప్పని సరిగా అందజేయాలి.
8. *Candidate will **not** be permitted to leave the examination hall till the completion of the stipulated examination time.*
   నిర్దేశించిన పరీక్షా సమయం పూర్తి కాకుండా పరీక్షా గదిని విడిచి వెళ్ళేందుకు అభ్యర్థిని అనుమతించరు.



www.sakshieducation.com

Booklet Code **B**

## Part - I : Child Development and Pedagogy

1. Students, to behave in accordance with the morals and ideals of teachers, teachers' behaviour should be in this level of Kohlberg's Moral Development theory.
   (1) Abstract conventional
   (2) Conventional
   (3) Post conventional
   (4) Pre conventional

   విద్యార్థులు, ఉపాధ్యాయులను నైతికంగా ఆదర్శంగా తీసుకొని ప్రవర్తించాలంటే ఉపాధ్యాయుల ప్రవర్తన కోల్‌బర్గ్ 'నైతిక వికాస సిద్ధాంతము' లోని ఈ స్థాయిలో ఉండాలి.
   (1) అమూర్త సాంప్రదాయక
   (2) సాంప్రదాయక
   (3) ఉత్తర సాంప్రదాయక
   (4) పూర్వ సాంప్రదాయక

2. For an effective classroom teaching this is also important along with readiness, content construction and instructional order, according to Bruner.
   (1) Reinforcement
   (2) Attention
   (3) Retention
   (4) Reproduction

   బ్రూనర్ ప్రకారం, ఉపాధ్యాయుడు తరగతిలో విషయాన్ని ప్రభావవంతంగా బోధించవలెనన్న, సన్నద్ధత, విషయ నిర్మాణం, వరుసక్రమాలతో పాటు ఈ అంశం కూడ ముఖ్యంగా ఉండాలి.
   (1) పునర్బలనం
   (2) అవధానం
   (3) ధారణ
   (4) పునరుత్పాదకం

3. A person's interaction with environment results in the development of this ....
   (1) Genes
   (2) Instincts
   (3) Personality
   (4) Aptitude

   వ్యక్తి తన పరిసరాలతో జరిపే ప్రతిచర్యల ఫలితంగా ..........
   (1) జన్యువులు రూపొందుతాయి.
   (2) సహజాతాలు రూపొందుతాయి.
   (3) మూర్తిమత్వం రూపొందుతుంది.
   (4) సహజ సామర్థ్యం రూపొందుతుంది.

4. One of the following is not a sub test of Differential Aptitude test.
   (1) Mechanical reasoning
   (2) Verbal reasoning
   (3) Spatial relations
   (4) Artistic relations

   ఈ క్రింది వానిలో డిఫరెన్షియల్ ఆప్టిట్యూడ్ టెస్ట్‌లో ఉపపరీక్ష కానిది.
   (1) యాంత్రిక వివేచనం
   (2) శాబ్దిక వివేచనం
   (3) ప్రాదేశిక సంబంధాలు
   (4) కళాత్మక సంబంధాలు

www.sakshieducation.com

Booklet Code **B**

**5.** Among the following methods, the method that have high 'subjectivity'.

(1) Observation method

(2) Case study method

(3) Experiment method

(4) Introspection method

కింది అధ్యయన పద్ధతులలో 'వ్యక్తి నిష్ఠత' అధికంగా గల పద్ధతి

(1) పరిశీలనా పద్ధతి

(2) వ్యక్తి అధ్యయన పద్ధతి

(3) ప్రయోగ పద్ధతి

(4) అంతః పరీక్షణా పద్ధతి

**6.** In this type of counselling, the counsellor plays a major role than the students in solving behavioural problems of students.

(1) Non directive counselling

(2) Eclectic counselling

(3) Directive counselling

(4) Career counselling

విద్యార్థుల ప్రవర్తనా సమస్యలను పరిష్కరించుటలో వారికంటె ఎక్కువగా మంత్రికుడి ప్రమేయము అధికంగా ఉండే మంత్రణం

(1) అనిర్దేశక మంత్రణం

(2) శ్రేష్ఠగ్రాహ్య మంత్రణం

(3) నిర్దేశక మంత్రణం

(4) జీవనగమన మంత్రణం

**7.** The behavioural changes that occur due to this in an individual can not be considered as learning.

(1) Experience

(2) Maturity

(3) Imitation

(4) Training

వ్యక్తిలో దీనివలన ఏర్పడే ప్రవర్తనా మార్పులను అభ్యసనంగా పరిగణించము.

(1) అనుభవం

(2) పరిపక్వత

(3) అనుకరణ

(4) శిక్షణ

**8.** Choose the correct statement in respect of growth and development of an individual.

(1) Growth is a part of the development.

(2) Growth and development continue throughout the life of an individual.

(3) There are no individual differences in growth and development.

(4) Development is quantitative, Growth is qualitative.

వ్యక్తి పెరుగుదల, వికాసాలకు సంబంధించి సరైన దానిని గుర్తించండి.

(1) పెరుగుదల వికాసంలో భాగమై ఉంటుంది.

(2) వికాసం, పెరుగుదలలు వ్యక్తి జీవితాంతం కొనసాగుతాయి.

(3) వికాసం, పెరుగుదలలో వైయక్తిక భేదాలుండవు.

(4) వికాసం పరిమాణాత్మకం, పెరుగుదల గుణాత్మకం.



www.sakshieducation.com

www.sakshieducation.com



**9.** NCF - 2005 suggested that the conduct of TLP should be this centric

(1) evaluation centred

(2) teacher centred

(3) student centred

(4) content centred

దీనిని కేంద్రంగా చేసుకొని బోధనాభ్యసన ప్రక్రియను నిర్వహించాలని NCF - 2005 సూచించింది.

(1) మూల్యాంకనా కేంద్రీకృతంగా

(2) ఉపాధ్యాయ కేంద్రీకృతంగా

(3) విద్యార్థి కేంద్రీకృతంగా

(4) విషయ కేంద్రీకృతంగా

**10.** Sudhakar, an 8th class student, frequently experiences the following critical situation in respect of personality development.

(1) Identity vs Identity confusion.

(2) Autonomy vs Shame

(3) Initiative vs Guilt

(4) Industry vs Inferiority

8వ తరగతి చదువుతున్న సుధాకర్ మూర్తిమత్వ వికాసపరంగా తరచుగా ఈ క్రింది సంక్లిష్ట పరిస్థితిని అనుభవించును.

(1) తాదాత్మ్యం vs తాదాత్మ్య సంభ్రమం

(2) స్వయం ప్రతిపత్తి vs సిగ్గు

(3) చొరవ vs అపరాధం

(4) శ్రమశీలత vs న్యూనత

**11.** Padmaja is studying 3rd class. During holidays she does not like to do homework but likes to play. But due to this motivation, she does the homework with a fear that the teacher does not like her.

(1) Social

(2) Extrinsic

(3) Intrinsic

(4) Achievement

పద్మజ మూడవ తరగతి చదువుతున్నది. ఆమెకు సెలవు దినములలో హోమ్‌వర్క్ చేయడం ఇష్టం ఉండదు. ఆమె ఆటలాడటానికి ఇష్టపడుతుంది. కాని టీచరు తనను ఇష్టపడదనే భయంతో హోమ్‌వర్క్ చేయుటలో గల ప్రేరణ

(1) సాంఘిక

(2) బాహ్య

(3) అంతర్

(4) సాధనా

**12.** A teacher to test this of the student narrated a concept in the story form and made the students to narrate the same concept to other students.

(1) Relearning

(2) Attitudes

(3) Recognition

(4) Recall

ఉపాధ్యాయుడు తరగతిలో ఒక భావాన్ని కథారూపంలో చెప్పి అదే విషయాన్ని విద్యార్థులతో ఇతరులకు చెప్పించాడు. వారిలో దీనిని మాపనం చేయదలచాడు.

(1) పునరభ్యసనం

(2) వైఖరులు

(3) గుర్తింపు

(4) పునః స్మరణ



www.sakshieducation.com

**13.** A person observing his friend failing in playing cricket, helped him by supporting required skills to excel. The transfer of learning that occured .....

(1) Negative

(2) Zero

(3) Positive

(4) Bilateral

క్రికెట్ ఆడటంలో విఫలమవుతున్న మిత్రున్ని గమనించిన ఒక వ్యక్తి అతనికి తగిన మెలకువలను సూచించి రాణించునట్లుగా సహాయం చేసినాడు. ఇచ్చట జరిగిన అభ్యసనా బదలాయింపు.

(1) ప్రతికూల

(2) శూన్య

(3) అనుకూల

(4) ద్విపార్శ్వ

**14.** "Students attitude towards teaching", can be assessed by using ...

(1) Rating scales

(2) Interviews

(3) Projective tests

(4) Cumulative records

బోధన పట్ల విద్యార్థుల వైఖరిని దీని ద్వారా మాపనం చేయవచ్చును.

(1) నిర్ధారణ మాపనులు

(2) ఇంటర్వ్యూలు

(3) ప్రక్షేపక పరీక్షలు

(4) క్యుములేటివ్ రికార్డులు

**15.** Observing of students in a specific controlled situation to study their helping and cooperative nature, is ....

(1) Natural observation method.

(2) Case study method.

(3) Interview method.

(4) Controlled observation method.

విద్యార్థులలో సహాయ, సహకార ప్రవృత్తులను అధ్యయనం చేయుటకై ఒక నిర్దిష్ట, నియంత్రిత సన్నివేశంలో గమనించుట.

(1) సహజ పరిశీలన పద్ధతి

(2) వ్యక్తి అధ్యయన పద్ధతి

(3) పరిపృచ్ఛ పద్ధతి

(4) నియంత్రిత పరిశీలన పద్ధతి

**16.** According to Ebbingus, the percentage of forgetting of the learnt material of an individual at the end of sixth day is ....

ఎబ్బింగస్ ప్రకారము, ఒక వ్యక్తి తాను నేర్చుకున్న దానిలో ఆరవరోజు చివరకు జరిగే విస్మృతి శాతం.

(1) 50%

(2) 25%

(3) 60%

(4) 75%





www.sakshieducation.com

Booklet Code **B**

**17.** According to 'CCE', 'conduct of evaluation continuously throughout the academic year', means ...
(1) before, during and after the teaching learning process.
(2) as a part of the teaching learning process only.
(3) at the end of the teaching learning process only.
(4) at the beginning of the teaching learning process only.

నిరంతర సమగ్ర మూల్యాంకనము ప్రకారం 'ఒక విద్యాసంవత్సరంలో మూల్యాంకనము నిరంతరం జరపాలి' అనుటలో అర్థం.
(1) బోధనాభ్యసన ప్రక్రియకు ముందు, నిర్వహణ సమయంలో, తర్వాత.
(2) బోధనాభ్యసన ప్రక్రియలో భాగంగా మాత్రమే.
(3) బోధనాభ్యసన ప్రక్రియ పూర్తి అయిన తర్వాత మాత్రమే.
(4) బోధనాభ్యసన ప్రక్రియ ప్రారంభములో మాత్రమే.

**18.** A teacher unable to establish interpersonal relationship with his colleagues underwent stress and got relieved from it by showing it in the classroom on the students. This is an example for .....
(1) Projection
(2) Displacement
(3) Repression
(4) Regression

ఉపాధ్యాయుడు తన పాఠశాలలోని సహఉపాధ్యాయులతో సరియైన సంబంధాలను నెలకొల్పుకోలేక, ఒత్తిడికి గురై, ఆ ప్రభావమును తరగతిలో విద్యార్థులపై చూపించుట ద్వారా ఉపశమనము పొందుట ..........
(1) ప్రక్షేపణము
(2) విస్థాపనము
(3) దమనము
(4) ప్రతిగమనము

**19.** A child at this stage behaves like an investigator by enquiring about the concrete concepts in different ways.
(1) Early adolescence
(2) Later childhood
(3) Early childhood
(4) Puberty

శిశువు ఈ దశలో తనకు కనిపించే అన్ని మూర్తభావనల గురించి పలుపలు విధాలుగా ప్రశ్నిస్తూ అన్వేషకుడిగా ప్రవర్తిస్తాడు.
(1) పూర్వ కౌమారదశ
(2) ఉత్తర బాల్యదశ
(3) పూర్వ బాల్యదశ
(4) యుక్తవారంభ దశ

**20.** At primary level, a student observed the writing of the teacher and habituated to write in a similar way. The learning theory involved in this is ....
(1) Trial and Error learning
(2) Insight learning
(3) Social learning
(4) Programmed learning

ప్రాథమిక స్థాయిలో విద్యార్థి, తన ఉపాధ్యాయుని యొక్క రాతపనిని గమనించి తాను అదేవిధంగా రాయుటను అలవరుచుకొన్నాడు. ఇందులో ఇమిడియున్న అభ్యసనా సిద్ధాంతం.
(1) యత్నదోష అభ్యసనం
(2) అంతర్దృష్టి అభ్యసనము
(3) సాంఘిక అభ్యసనం
(4) కార్యక్రమయుత అభ్యసనం

**21.** According to R.T.E. Act-2009, if students' strength in a primary school is more than 200, the teacher pupil ratio, excluding H.M. should not exceed .....

R.T.E. Act, 2009 ప్రకారము ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 200 కంటె ఎక్కువగా ఉన్నచో ప్రధానోపాధ్యాయుడు కాకుండా ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి దీనికి మించకుండా ఉండాలి.
(1) 1 : 20
(2) 1 : 30
(3) 1 : 35
(4) 1 : 40

www.sakshieducation.com



22. The approximate I.Q. of the 'educable mentally retarded', children is ....
'విద్యనభ్యసించగల బుద్ధిమాంద్యత' పిల్లల ప్రజ్ఞాలబ్ధి దాదాపుగా ఈ విధంగా ఉంటుంది.
(1) 50-70
(2) 1-20
(3) 20-39
(4) 30-50

23. Raheem at the age of 12 yrs, has passed class X with good grade. His mental age when compared to his chronological age is ....
(1) High
(2) Less
(3) Equal
(4) Very low
రహీం తన పన్నెండు సంవత్సరాల వయసులోనే పదవ తరగతిలో ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణుడైనాడు. అంటే అతని మానసిక వయస్సు, శారీరక వయస్సుకన్నా ..........
(1) ఎక్కువ
(2) తక్కువ
(3) సమానం
(4) అత్యల్పం

24. According to Piaget, children of this stage solve problem by testing hypothesis and thinking multidimensionally but not unidimensionally.
(1) Sensory operational stage
(2) Concrete operational stage
(3) Formal operational stage
(4) Pre-operational stage
పియాజె ప్రకారం ఈ క్రింది దశలో పిల్లలు సమస్యా పరిష్కారంలో ఒకే కోణంలో కాకుండా భిన్నకోణాలలో ఆలోచించడం, మానసిక ప్రాక్కల్పనలను పరీక్షించటం ద్వారా పరిష్కరిస్తారు.
(1) ఇంద్రియ చాలక దశ
(2) మూర్త ప్రచాలక దశ
(3) అమూర్త ప్రచాలక దశ
(4) పూర్వ ప్రచాలక దశ

25. Children learn by exploring their world and by experiences, but not by rewards and reinforcement. This is .....
(1) Behaviourism
(2) Cognitivism
(3) Associationism
(4) Psycho-analysis
దీని ప్రకారం పిల్లలు తమ ప్రపంచాన్ని అన్వేషించి, అనుభవాల ద్వారా అభ్యసనాన్ని గావిస్తారు, కాని బహుమతులు, పునర్బలనాల ద్వారా కాదు. ఇది ..........
(1) ప్రవర్తనా వాదం
(2) సంజ్ఞానాత్మక వాదం
(3) సంసర్గ వాదం
(4) మనోవిశ్లేషణ

26. The preparation of plans by the teacher for conduct of teaching learning process belongs to this stage of teaching.
(1) Reactive
(2) Interactive
(3) Post-active
(4) Pre-active
ఉపాధ్యాయుడు, బోధనాభ్యసన ప్రక్రియ జరుపుటకు ప్రణాళికలు తయారుచేయుట ఈ బోధనా దశకు చెందుతుంది.
(1) ప్రతిచర్యాత్మక
(2) పరస్పర చర్యాత్మక
(3) ఉత్తర చర్యాత్మక
(4) పూర్వ చర్యాత్మక



www.sakshieducation.com

www.sakshieducation.com



**27.** Inspite of providing effective teaching, training and other facilities learning doesn't occur in the student due to lack of maturity. This can be explained by this learning principle.

(1) Reinforcement
(2) Exercise
(3) Effect
(4) Readiness

ప్రభావవంతమైన బోధన, శిక్షణ, ఇతర సదుపాయాలు కల్పించినప్పటికి పరిపక్వత లేని కారణంగా విద్యార్థిలో అభ్యసన జరుగలేదు. దీనిని వివరించే అభ్యసన సూత్రము.

(1) పునర్బలనం
(2) అభ్యాస
(3) ఫలిత
(4) సంసిద్ధత

**28.** In teaching EVS of class-V, a teacher during his teaching learning process, encourages the students by participating himself and giving opportunities to express their thoughts, ideas and suggestions. This type of leadership is ....

(1) Participative
(2) Permissive
(3) Laissez faire
(4) Directive

ఐదవ తరగతి పరిసరాల విజ్ఞాన బోధనాభ్యసన ప్రక్రియలో విద్యార్థుల యొక్క ఆలోచనలు, భావాలు, సూచనలు వెలిబుచ్చుటకు అవకాశమిస్తూ, ప్రేరేపిస్తూ, తానూ ప్రక్రియలో పాల్గొంటూ కొనసాగించినచో ఆ ఉపాధ్యాయునికి క్రింది నాయకత్వ లక్షణాలు కలవు.

(1) సహభాగి నాయకత్వం
(2) అనుమతి పూర్వక నాయకత్వం
(3) జోక్యరహిత నాయకత్వం
(4) నిర్దేశిత నాయకత్వం

**29.** Among the following learning theories, this gives more importance to 'response'.

(1) Bruner's Theory of instruction.
(2) Skinner's operant conditioning.
(3) Thorndike's Trial and Error learning.
(4) Pavlov's classical conditioning.

క్రింది అభ్యసనా సిద్ధాంతాలలో 'ప్రతిస్పందన'కు అధిక ప్రాధాన్యతను ఇచ్చినది.

(1) బ్రూనర్ బోధనా సిద్ధాంతం
(2) స్కిన్నర్ కార్యసాధక నిబంధనం
(3) థారన్‌డైక్ యత్న-దోష అభ్యసనం
(4) పావ్‌లోవ్ శాస్త్రీయ నిబంధనం

**30.** The most helpful activity for the development of psycho-motor domain among the children

(1) Essay writing competitions
(2) Playing games
(3) Mock Parliament
(4) Elocution competitions

విద్యార్థులలో మానసిక చలనాత్మకరంగ వికాసమునకు అత్యధికంగా దోహదపడే కృత్యం

(1) వ్యాసరచన పోటీలు
(2) ఆటలాడుట
(3) నమూనా పార్లమెంటు
(4) ఉపన్యాస పోటీలు



www.sakshieducation.com

www.sakshieducation.com

Booklet Code **B**

## Part II : Telugu (Language - I)

**31-35. కింది పద్యం చదివి 31 నుండి 35 ప్రశ్నలకు జవాబులు గుర్తించండి.**

తనువ దెవరి సొమ్ము తనదని పోషింప
ద్రవ్యమెవరి సొమ్ము దాచుకొనఁగఁ
బ్రాణమెవరి సొమ్ము పారిపోవక నిల్ప
విశ్వదాభిరామ ! వినురవేమ !

**31.** 'దాచుకొనఁగఁ బ్రాణమెవరి' – విడదీస్తే
(1) దాచుకొన + ప్రాణము + ఎవరి
(2) దాచుకొనఁగఁ + బ్రాణం + ఎవరి
(3) దాచుకొనఁగన్ + ప్రాణము + ఎవరి
(4) దాచుకొనంగ + ప్రాణ + మెవరి

**32.** ఈ పద్యంలోని మకుటం
(1) అభిరామ ! వినుర వేమ !
(2) విశ్వదాభిరామ ! వినురవేమ !
(3) వినుర వేమ !
(4) వేమ !

**33.** ఈ పద్యాన్ని అనుసరించి
(1) తనువు ఒక ధనం.
(2) తనువు మనది కాదు.
(3) తనువును పోషించకూడదు.
(4) తనువే ముఖ్యమైంది.

**34.** పారిపోనీయకుండా దీన్ని నిల్పలేం' – అంటున్నాడు కవి –
(1) విశ్వం
(2) సొమ్ము
(3) ప్రాణం
(4) శరీరం

**35.** ఈ పద్యం ద్వారా వేమన చెప్పదలచుకున్న దేమి?
(1) తనువు, ధనం, ప్రాణం ఇతరులవి.
(2) తనువు, ధనం, ప్రాణం మనం కాపాడుకోలేం.
(3) తనువు, ధనం, ప్రాణం – ఎవ్వరిదైనా కాపాడవచ్చు.
(4) తను ధన ప్రాణాలు విలువైనవి.

**36-40. కింది వచనం చదివి 36 నుండి 40 ప్రశ్నలకు జవాబులు గుర్తించండి.**

పిల్లలు అర్థం చేసుకోవడానికి వీలుగా, తేలికగా ఉండే పుస్తకాలు మాత్రమే బిగ్గరగా చదవడానికి ఎంచుకోవాలని అనుకోవలసిన పనిలేదు. మనకు చాలా ఇష్టమైన పుస్తకాలను ఆనందంతో, భావవ్యక్తీకరణతో చదువుతున్నప్పుడు పిల్లలు వినడానికి ఇష్టపడతారు. చదువుతున్న విషయం అర్థం కాకపోయినప్పటికీ కనీసం కొంతసేపైనా వింటారు. పెద్దవాళ్ళు మాట్లాడుతున్నప్పుడు, పిల్లలకు అందులో విషయం ఎక్కువభాగం అర్థం కాకపోయినప్పటికీ ఏమాత్రం తెలియకపోయినప్పటికీ వినాలని వారు కోరుకోవడం అందరికీ తెలిసిందే. అటువంటప్పుడు వారికి అర్థం కాని విషయం చదివినందువల్ల ఇబ్బందేమీ ఉండదు. ఒకసారి నేను ఒకటో తరగతి పిల్లలకు పాఠాలు చెపుతున్నప్పుడు వారు అలవాటు పడిన తేలికైన కథలు కాకుండా కొద్దిగా కష్టమైనది బిగ్గరగా చదివి వినిపించే ప్రయత్నం చేశాను. ఎ.జె. చర్చ్ రాసిన 'ది ఒడిస్సీ ఫర్ బాయిస్ అండ్ గర్ల్స్' అనే పుస్తకం ఎంచుకున్నాను. నేను చిన్నతనంలో ఈ పుస్తకం అంటే ఇష్టపడేవాడిని. కాని ఒకటో తరగతి వారికి చాలా కష్టమని, వారికి అర్థం కాదని చాలామంది టీచర్లు భావిస్తారు. కాని ఒకటో తరగతి పిల్లలు చాలా ఇష్టపడతారు. ఆ తరువాత కూడా ఈ పుస్తకం చదివి, వినిపించమని కోరేవారు.

– జాన్ హోల్ట్



www.sakshieducation.com

www.sakshieducation.com



**36.** పిల్లలు ఇష్టపడేవి -

(1) అర్థంకాని విషయాలు చదవడం.

(2) అర్థం చేసుకోవడానికి వీలుపడని పుస్తకాలు.

(3) అర్థం చేసుకోవడానికి వీలైన పుస్తకాలు.

(4) ఆనందంతో, భావవ్యక్తీకరణతో చదివే పుస్తకాలు వినడం.

**37.** ఈ వ్యాసకర్తకు ఇష్టమైన పుస్తకం

(1) ది ఒడిస్సీ ఫర్ బాయిస్ అండ్ గర్ల్స్

(2) ఎ.జె. చర్చ్ చరిత్ర

(3) ఎ.జె. చర్చ్ ఆత్మకథ

(4) జాన్ హోల్ట్ రచన

**38.** చాలామంది టీచర్ల భావన

(1) ఒకటో తరగతి పిల్లలకు 'ది ఒడిస్సీ ఫర్ బాయిస్ అండ్ గర్ల్స్' పుస్తకం అర్థం కావడం చాలా కష్టం.

(2) ఒకటో తరగతి పిల్లలు పుస్తకాలు చదవమంటారు.

(3) ఒకటో తరగతి పిల్లలు వినడం ఇష్టపడరు.

(4) ఒకటో తరగతి పిల్లలకు కొన్ని పుస్తకాలు అర్థం కావు.

**39.** పిల్లలు -

(1) బిగ్గరగా చదవడం ఇష్టపడరు.

(2) అర్థం కాకపోయినప్పటికీ వినడం కోరుకుంటారు.

(3) అర్థం చేసుకోవాలనుకుంటారు.

(4) ఎట్లా చదివినా వింటారు.

**40.** ఈ వ్యాసంలోని విషయం

(1) పిల్లల శ్రవణాసక్తిని గురించి చెపుతున్నది.

(2) పిల్లల ఆటపాటలను తెల్పుతున్నది.

(3) రచయిత పఠనాసక్తిని ప్రకటిస్తున్నది.

(4) టీచర్ నిరక్షరాస్యతను ఎత్తి చూపుతున్నది.

**41.** ఎంగిలిపూల బతుకమ్మను ఏరోజు పేరుస్తారు?

(1) చవితి నాడు

(2) పెత్రమాస నాడు

(3) దశమి నాడు

(4) దుర్గాష్టమి నాడు

**42.** ఈయన రచించిన 'జైలు' కథల సంపుటి సుప్రసిద్ధం.

(1) దాశరథీ రంగాచార్యులు

(2) వట్టికోట ఆళ్వారు స్వామి

(3) కాళోజి

(4) పొట్లపల్లి రామారావు

**43.** 'కంఠీరవం' అనే మాటకు గల వేర్వేరు అర్థాలు.

(1) సింహం, చక్రవర్తి, ఆకాశం

(2) కన్నీరు, అగ్ని, సింహం

(3) సింహం, ఏనుగు, పావురం

(4) ఏనుగు, పిల్లి, ఎలుక

**44.** 'తెలంగాణ ఉద్యమ పితామహుడు' పేరుగాంచినవారు.

(1) ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్

(2) వానమామలై వరదాచార్యులు

(3) దాశరథి కృష్ణమాచార్యులు

(4) సురవరం ప్రతాపరెడ్డి



www.sakshieducation.com

www.sakshieducation.com

Booklet Code **B**

45. 'భాష విశ్లేషణం గల వస్తువు కాదు. అది సంశ్లిష్ట దృగ్విషయం' అన్నవారు –
   (1) SK. కృష్ణస్వామి
   (2) SK. వర్మ
   (3) N. కృష్ణస్వామి
   (4) SK. వర్మ మరియు N. కృష్ణస్వామి

46. అక్షర చిత్రాలు చదివించడం వలన పిల్లల్లో ప్రధానంగా పెంపొందే సామర్థ్యం.
   (1) శ్రవణం
   (2) పఠనం
   (3) లేఖనం
   (4) భాషణం

47. 'పాదపీఠము ఎప్పటికేలేక రవి పుట్టి నేర్పునటయ్య భాస్కరా!' – ఈ పాదంలోని 4వ గణం
   (1) ర
   (2) న
   (3) త
   (4) జ

48. 'నీటి మీద తేలు తేలుతున్నది' – ఈ వాక్యంలోని అలంకారం
   (1) లాటానుప్రాస
   (2) వృత్త్యనుప్రాస
   (3) ఛేకానుప్రాస
   (4) అంత్యానుప్రాస

49. నెలవారీ నిర్వహించే అదనపు కార్యక్రమాలు ఉండే ప్రణాళిక
   (1) యూనిట్ ప్రణాళిక
   (2) పాఠ్య ప్రణాళిక
   (3) వార్షిక ప్రణాళిక
   (4) కాలాంశ ప్రణాళిక

50. నిరంతర సమగ్ర మూల్యాంకనం ఎక్కడ నిర్వహించబడాలి?
   (1) తరగతిలో, బడిలో, ఇంటిలో, గుడిలో
   (2) తరగతి గదిలో
   (3) తరగతి గది బయట
   (4) తరగతి లోపల, బయట

51. ఆధునిక బోధన శాస్త్రాన్ననుసరించి ఉపాధ్యాయుడు కాడు –
   (1) శాసకుడు
   (2) బోధకుడు
   (3) సహాయకుడు
   (4) వక్త

52. పిల్లల పరిశీలన శక్తిని పెంపొందింపజేసేందుకు ఉపకరించేది.
   (1) వ్యాసరచన
   (2) ఉపన్యాసం
   (3) అభ్యసన సామగ్రి
   (4) చర్చ



www.sakshieducation.com

Booklet Code **B**

53. 'చలిపెడుతున్నదని అర్రల కెల్లి బయటికెళ్లలేదు' - ఈ వాక్యంలో 'అర్ర' అనే మాటకు అర్థం -

(1) ఇల్లు

(2) దుప్పటి

(3) గది

(4) రంధ్రం

54. 'వసుధ' - అనే పదానికి వ్యుత్పత్తి

(1) వర్తులాకారంగా తిరిగేది

(2) ద్రవ్యాదులను ధరించేది

(3) వసుస్తాన్ని ధరించేది

(4) సుధను కల్గి ఉండేది

55. 'సాగువాటువాడు సాగకపోతే సాలంతా ఆగిపోతది' అనే సామెతలోని అనుభవానికి మూలం -

(1) విద్య

(2) వివాహ వ్యవస్థ

(3) వ్యవసాయం

(4) వ్యాపారం

56. 'బంగారం' అనే పదానికి ప్రకృతి రూపం

(1) సువర్ణం

(2) శృంగారం

(3) పుత్తడి

(4) భృంగారం

57. 'ఆహా! ఆ ప్రాంతమంతా శోభాయమానంగా ఉన్నది' - ఈ వాక్యంలోని అవ్యయం

(1) ఆహా!

(2) ఆ

(3) ప్రాంతం

(4) శోభాయమానం

58. 'వయోవృద్ధుడు' - సమాసానికి విగ్రహవాక్యం

(1) వయస్సు మరియు వృద్ధుడు

(2) వయస్సైన వృద్ధుడు

(3) వృద్ధుని వయస్సు

(4) వయస్సుచేత వృద్ధుడు

59. నింగిలోని చందురుని చూసి సంతోషించాను' - ఈ వాక్యంలో ఉన్న విభక్తులు

(1) ద్వితీయా, ప్రథమా

(2) సప్తమీ, ద్వితీయా

(3) ద్వితీయా, ద్వితీయా

(4) షష్ఠీ, ద్వితీయా

60. 'క్ష్మి' అనే సంశ్లేషాక్షరంలోని ధ్వని క్రమం -

(1) క్ష్ + మ్ + ఇ

(2) కి + షి + మి

(3) క్ + ష్ + మి

(4) క్ + ష్ + మ్ + ఇ

www.sakshieducation.com

Booklet Code **B**

## Part-III : English (Language - II)

**61-65.** Read the following passage.

Rabindranath Tagore's emergence as an 'Educator' was completely a matter of personal development, a necessary outcome of the entire course of his life and experience. He was born into a house, which had been a center for numerous ethnic and social movements and a nucleus of all sorts of progressive ideas and actions. Tagore absorbed all the rich and varied elements of eastern and western culture that made him a cosmopolitan. Tagore found his days in traditional school wasteful and oppressive. He had acquired more knowledge by self-education that gave shape and direction to his numerous powers and potentialities. He evolved as an educated par excellence. Tagore was at home in humanities as well as sciences; besides having a strong poetic sense, an in-depth intuition with philosophy, and profound relation with music and arts. The tangible embodiment of this realization was Santiniketan. It was founded on 21st December 1901 at the land purchased by his father Maharshi Debendranath to establish a place for meditation. Initially, there were five students, 'all boys and all Bengalis', four of them from Calcutta and the fifth the founder's son. Rabindranath Tagore himself described Santiniketan as his 'tangible poem', as the boat, the 'golden boat' 'sonar tori' carried the best cargo of his life. In a letter to the Prince of Tripura, the poet educator wrote 'I wish to keep my students away from all the luxuries of European life and any blind infatuation with Europe and thus lead them in the ways of sacred and unsullied Indian tradition of poverty.' The world responded and honoured him not merely as a poet, but as a Poet Educator, as Gurudeva!

*Now answer the following questions choosing the right option.*

**61.** Tagore turned cosmopolitan ......
(1) Since he was traditional.
(2) Since he was a self educator.
(3) As he absorbed western and eastern culture.
(4) For being a poet.

**62.** Tagore had strong poetic sense besides .....
(1) Proficient in psychology.
(2) Proficient in music and arts.
(3) Being adept in sports.
(4) Being tactical.

**63.** Santiniketan was founded .....
(1) As an education centre for Bengalis.
(2) To impart education amongst the poor.
(3) As a centre for meditation.
(4) To realize Tagore's dream.

**64.** Tagore wrote 'I wish to keep my students ... Indian tradition of poverty' to ...
(1) the Govt. of India.
(2) the government of Bengal.
(3) the Prince of Tripura.
(4) the Prince of Patna.

**65.** Tagore attributes his tangible poem to .....
(1) Indian sub-continent.
(2) Santiniketan.
(3) his philosophy.
(4) his disciples.



www.sakshieducation.com

www.sakshieducation.com

Booklet Code **B**

**66-70.** The following passage has five numbered blanks. For each blank 'four alternatives' are given. Identify the correct option for each blank.

Hi ! I am Renu. Well, I <u>(66)</u> as the fourth child in a family of seven. It was fun. I never <u>(67)</u> to look for friends to play with each other too but we were always great friends. On the other side, food was not in plenty because my father's <u>(68)</u> income wasn't anything much. We had to share many things in our life. Well, that taught me how to share and be happy with <u>(69)</u> we had. The best part of it was that we all learned to eat <u>(70)</u> that came our way.

**66.** (1) grew on
(2) grew away
(3) grew out
(4) grew up

**67.** (1) had
(2) have
(3) liked
(4) has

**68.** (1) grand
(2) sole
(3) joint
(4) huge

**69.** (1) very little
(2) little
(3) a little
(4) the little

**70.** (1) everything
(2) something
(3) anything
(4) nothing

**71.** Read the conversation openers labelled as *(i)*, *(ii)*, *(iii)* & *(iv)* given on the left and their responses as *(a)*, *(b)*, *(c)* & *(d)* on the right.

| | | | |
|---|---|---|---|
| *(i)* | How's it going ? | *(a)* | Same here. |
| *(ii)* | Lovely weather ! | *(b)* | Great. |
| *(iii)* | I'll be in touch. | *(c)* | Bye for now. |
| *(iv)* | It's been very interesting talking to you. | *(d)* | Yes, it is. |

The sentences *(i)*, *(ii)*, *(iii)* and *(iv)* can be matched respectively as ....

(1) *b, c, d, a*

(2) *b, d, c, a*

(3) *a, d, c, b*

(4) *c, a, d, b*

**72.** The underlined part in one word is pronounced in the same way as the letter 's' in 'measure'. Find it out.

(1) a<u>cc</u>ent

(2) do<u>z</u>ing

(3) garrage

(4) pa<u>ss</u>ion

**73.** We <u>unlocked</u> the door and <u>entered</u> our apartment. We were ...... <u>shocked</u> to <u>find</u> the whole place in disarray.

Identify the verb in passive voice in the above passage.

(1) find

(2) unlocked

(3) entered

(4) shocked



www.sakshieducation.com

74. I saw him crossing the bridge. The structure of the underlined part of the sentence is .......

(1) Subject + Verb + Pronoun + Present Participle.

(2) Subject + Verb + Noun + Gerund.

(3) Subject + Verb + Pronoun + Infinitive.

(4) Subject + Verb + Noun + Past Participle.

75. There is no coffee - Would you like a cup of tea instead ? Identify the part of speech of the underlined word.

(1) preposition

(2) conjunctior

(3) adjective

(4) adverb

76. You make a face .......

(1) When you deliberately ignore them.

(2) When you want to control your laughter.

(3) When you are not pleased about something.

(4) When you accept it in a straight forward way.

77. Those who have learnt English use terms like 'thank you' and 'sorry' more often than others who have not learnt English. It means that ....

(1) Language is arbitrary.

(2) Language exhibits redundancy.

(3) Language is creative.

(4) Language transmits culture.

78. Using gestures, expressions and actions is one of the techniques used to teach .......

(1) Grammar

(2) Spelling

(3) Vocabulary

(4) Pronunciation

79. Capital letters are not used .......

(1) to begin each fresh line of poetry.

(2) to begin a sentence.

(3) to begin all adjectives, which describe God.

(4) to write the pronoun 'I' and the interjection 'O'.

80. One among the following is not the suffix of Adjectives. Identifv it.

(1) - ful

(2) - less

(3) - some

(4) - hood



www.sakshieducation.com

**81.** No other democracy in the world is .......

Choose the right option to complete the sentence.

(1) larger than India.

(2) the largest in India.

(3) not so large as India.

(4) as large as India.

**82.** One among the following does not describe part of our body. Find it out.

(1) plump

(2) curly

(3) wrinkled

(4) trendy

**83.** The exchanges of a conversation between two people are given below in a jumbled order. Identify their right order to make a meaningful conversation.

*(a)* Not too well.

*(b)* I' m beginning to hate my job.

*(c)* Hi George! How have you been?

*(d)* How come? What's the matter?

*(e)* I thought you quite liked it.

(1) *c, a, d, b, e*

(2) *c, d, a, e, b*

(3) *b, c, e, a, b*

(4) *d, b, c, e, a*

**84.** Identify the correct question for the reply, 'No, they have to finance their own studies.'

(1) Do they finance your studies ?

(2) Do students in your country get a grant ?

(3) Do you get credits for your exams ?

(4) Do you get a grant for your studies ?

**85.** Read the sentences *(a)*, *(b)*, *(c)* and *(d)*. Out of them, only two are grammatically correct. Identify them.

*(a)* I am seeing the doctor at 10 O' clock.

*(b)* I was wondering if you had two single rooms.

*(c)* I am looking forward to seeing you again.

*(d)* I am liking this music.

(1) *(b)* and *(d)*

(2) *(a)* and *(b)*

(3) *(a)* and *(d)*

(4) *(b)* and *(c)*

**86.** The British ....... is sailing from Southampton early this morning. Identify the appropriate word to fill in the blank.

(1) fleet

(2) herd

(3) fleece

(4) flock

www.sakshieducation.com

www.sakshieducation.com

Booklet Code **B**

**87.** The file / folder with a collection of learner's work assembled over a period of time is .......

(1) a Journal

(2) a Portfolio

(3) a Bigbook

(4) a Diary

**88.** The correct choice or option among the alternatives in a Multiple Choice Question is called .......

(1) Key

(2) Stem

(3) Option

(4) Distractor

**89.** One of the tools of Formative assessment is .......

(1) Conventions of writing.

(2) Reading comprehension.

(3) Project work.

(4) Grammar.

**90.** One of the features of Diary writing is ......

(1) maintaining proper layout of the text.

(2) design and graphics.

(3) use of polite language.

(4) use of language appropriate to mood.

www.sakshieducation.com



www.sakshieducation.com

Booklet Code **B**

## PART IV(a) : Mathematics - Content

**91.** The smallest number that must be added to 321727, so that the resultant exactly divisible by 3 is ....

ఏ కనిష్ఠ సంఖ్యను 321727 నకు కలిపిన వచ్చు సంఖ్య 3 చే నిశ్శేషంగా భాగించబడుతుంది?

(1) 3

(2) 1

(3) 2

(4) 4

**92.** Number of Integers lie between $(35)^2$ and $(36)^2$

$(35)^2$ మరియు $(36)^2$ ల మధ్యగల పూర్ణసంఖ్యల సంఖ్య

(1) 74

(2) 68

(3) 72

(4) 70

**93.** Which of the following is not a pythagorean triple.

క్రింది వానిలో పైథాగోరియన్ త్రికము కానిది.

(1) 6, 8, 12

(2) 5, 12, 13

(3) 6, 8, 10

(4) 7, 24, 25

**94.** A glass rod of length 32.75 cm is broken into three pieces. If the length of two pieces are 7.05 cm and 12.325 cm., then the length of the third piece is (in cm) ......

32.75 సెం.మీ. పొడవు గల ఒక గాజు కడ్డీ విరిగి మూడు ముక్కలైనది. రెండు ముక్కల యొక్క పొడవులు 7.05 సెం.మీ. మరియు 12.325 సెం.మీ. అయిన మూడవ ముక్క పొడవు (సెం. మీటర్లలో)

(1) 13.635

(2) 13.475

(3) 13.365

(4) 13.375

**95.** $[124 - \{(48 \div 6 + 4 \times 3 - (-6))\}] =$

(1) $\frac{368}{3}$

(2) 112

(3) 98

(4) 122

**96.** After 12 years, Devasena's age will become four times that of her present age, then her present age is (in years) .....

12 సంవత్సరముల తరువాత దేవసేన వయసు ప్రస్తుత వయసునకు 4 రెట్లు అయిన ఆమె ప్రస్తుత వయసు (సంవత్సరాలలో).

(1) 3

(2) 4

(3) 5

(4) 6





www.sakshieducation.com

Booklet Code **B**

**97.** If a pie-chart is drawn for the following data, then the angle of sector representing mathematics is ....

| Subject | Telugu | English | Mathematics | Science | Social |
|---|---|---|---|---|---|
| Marks | 17 | 20 | 18 | 16 | 19 |

క్రింది దత్తాంశమునకు వృత్త రేఖా చిత్రాన్ని గీయగా గణితము మార్కులను సూచించు సెక్టారు యొక్క కోణం

| విషయము | తెలుగు | ఇంగ్లీషు | గణితము | సామాన్య శాస్త్రము | సాంఘిక శాస్త్రము |
|---|---|---|---|---|---|
| మార్కులు | 17 | 20 | 18 | 16 | 19 |

(1) 76°

(2) 80°

(3) 72°

(4) 68°

**98.** The parallel sides of a trapezium are in the ratio of 2:5 and the distance between parallel sides is 10 cm. If the area of trapezium is 350 $cm^2$, then the lengths of parallel sides are (in cm) ....

ఒక సమలంబ చతుర్భుజములో సమాంతర భుజాల నిష్పత్తి 2:5 మరియు సమాంతర భుజాల మధ్య దూరం 10 సెం.మీ. దాని వైశాల్యం 350 చ. సెం.మీ. అయిన దాని సమాంతర భుజాల పొడవులు (సెం. మీటర్లలో)

(1) 12, 60

(2) 10, 25

(3) 20, 50

(4) 15, 75

**99.** If each edge of a cube is doubled, then its volume becomes .....

(1) $\frac{1}{8}$ times

(2) 4 times

(3) 16 times

(4) 8 times

ఒక సమఘనము యొక్క ప్రతి అంచును రెట్టింపు చేసిన ఏర్పడు సమఘనపు ఘనపరిమాణము, మొదటి సమఘనపు ఘనపరిమాణానికి .........

(1) $\frac{1}{8}$ రెట్లు

(2) 4 రెట్లు

(3) 16 రెట్లు

(4) 8 రెట్లు

**100.** If the perimeter of an equilateral triangle is 24 cm, then its altitude is (in cm) ......

ఒక సమబాహు త్రిభుజము యొక్క చుట్టు కొలత 24 సెం.మీ. అయిన దాని ఎత్తు (సెం. మీటర్లలో)

(1) $24\sqrt{3}$

(2) $3\sqrt{3}$

(3) $16\sqrt{3}$

(4) $4\sqrt{3}$

**101.** The size of the class of the classes 10 - 19; 20 - 29; 30 - 39; .........

10 - 19; 20 - 29; 30 - 39; ......... తరగతుల యొక్క తరగతి అంతరము

(1) 10.5

(2) 10.0

(3) 9.0

(4) 9.5





www.sakshieducation.com

www.sakshieducation.com



**102.** The part of the home work left, when Pranava finished $\frac{5}{12}$ part of his home work on saturday and $\frac{1}{4}$ part on sunday is .....

ప్రణవ తన ఇంటి పనిలో శనివారము రోజున $\frac{5}{12}$ వ భాగాన్ని మరియు ఆదివారము రోజున $\frac{1}{4}$ వ భాగాన్ని పూర్తి చేసిన ఇంకను మిగిలిన ఇంటి పని భాగము.

(1) $\frac{5}{12}$

(2) $\frac{1}{3}$

(3) $\frac{1}{4}$

(4) $\frac{1}{12}$

**103.** The largest of the fractions, $\frac{5}{7}, \frac{3}{5}, \frac{9}{14}$ and $\frac{8}{15}$ is .....

$\frac{5}{7}, \frac{3}{5}, \frac{9}{14}$ మరియు $\frac{8}{15}$ భిన్నాలలో అతి పెద్ద భిన్నము.

(1) $\frac{5}{7}$

(2) $\frac{3}{5}$

(3) $\frac{9}{14}$

(4) $\frac{8}{15}$

**104.** In $\Delta ABC$, if $\angle A = 60°$ and $\angle B = \angle C$, then triangle ABC is .....

(1) Obtuse angled

(2) Scalene

(3) Right angled

(4) Equilateral

త్రిభుజము ABC లో $\angle A = 60°$ మరియు $\angle B = \angle C$ అయిన త్రిభుజము ABC

(1) అధికకోణ త్రిభుజము

(2) విషమబాహు త్రిభుజము

(3) లంబకోణ త్రిభుజము

(4) సమబాహు త్రిభుజము

**105.** The length of a Rectangle is 3 cm more than its breadth. If its perimeter is 30 cm, then its length is (in cm) .....

ఒక దీర్ఘ చతురస్రము యొక్క పొడవు, వెడల్పు కంటే 3 సెం.మీ. ఎక్కువ. దాని చుట్టుకొలత 30 సెం.మీ. అయిన ఆ దీర్ఘ చతురస్రము యొక్క పొడవు (సెం. మీటర్లలో)

(1) 3

(2) 10

(3) 9

(4) 6

**106.** On subtracting $3x^2 + 5x + 3$ from $7x^3 + 6x - 9$

$7x^3 + 6x - 9$ నుండి $3x^2 + 5x + 3$ ను తీసివేయగా

(1) $7x^3 - 3x^2 + x - 12$

(2) $-7x^3 - 3x^2 + x + 12$

(3) $-7x^3 + 3x^2 - x + 12$

(4) $7x^3 + 3x^2 - x - 12$



www.sakshieducation.com

www.sakshieducation.com



**107.** In a triangle, one of the exterior angles is 84°. If its interior opposite angles are in the ratio of 1 : 2, then the angles of the triangle are ......

ఒక త్రిభుజము యొక్క బాహ్య కోణాలలో ఒక కోణం 84°. ఆ కోణపు అంతరాభిముఖ కోణాల నిష్పత్తి 1 : 2 అయిన ఆ త్రిభుజము యొక్క కోణాలు

(1) 40°, 80°, 60°

(2) 30°, 60°, 90°

(3) 24°, 48°, 108°

(4) 28°, 56°, 96°

**108.** If PQRS is a parallelogram then,

$\angle P - \angle R = .......$

PQRS సమాంతర చతుర్భుజము అయిన

$\angle P - \angle R = .......$

(1) 60°

(2) 90°

(3) 0°

(4) 45°

**109.** If 21% of a certain number is 63, then the number is ......

ఒక సంఖ్య యొక్క 21 శాతము 63 అయిన ఆ సంఖ్య

(1) 350

(2) 300

(3) 250

(4) 200

**110.** In a school, there are 3 teachers to 45 students. If 300 more students are enrolled, then the number of additional teachers required in the school to maintain the same ratio.

ఒక పాఠశాలలో 45 మంది విద్యార్థులకు ముగ్గురు ఉపాధ్యాయులు కలరు. అదనంగా 300 మంది విద్యార్థులు చేరిన ఉపాధ్యాయులు, విద్యార్థులు అదే నిష్పత్తిలో ఉండుటకు అదనంగా కావలసిన ఉపాధ్యాయుల సంఖ్య

(1) 20

(2) 30

(3) 25

(4) 23

**111.** The present population of a city is 157464. If the population increased by 8% annually then the population of the city 3 years ago was .....

ఒక పట్టణము యొక్క ప్రస్తుత జనాభా 157464. ఆ పట్టణ జనాభా సంవత్సరానికి 8% చొప్పున పెరిగినది. 3 సంవత్సరాల క్రితం ఆ పట్టణ జనాభా .....

(1) 1,25,000

(2) 1,00,000

(3) 1,20,000

(4) 1,15,000

**112.** The scale of map is given as 1:250000. Two cities are 6 cm apart on the map. Then the actual distance between them is .....

ఒక పటము యొక్క స్కేలు 1:250000. ఆ పటములో రెండు పట్టణాల మధ్య దూరము 6 సెం.మీ. అయిన ఆ పట్టణాల మధ్య వాస్తవ దూరము

(1) 25 km

(2) 15 km

(3) 10 km

(4) 6 km



www.sakshieducation.com

www.sakshieducation.com



**113.** If the mean of the observations $x_1, x_2, x_3, \ldots\ldots. x_{10}$ is 30, then the mean of $x_1 + 2$, $x_2 + 4$, $x_3 + 6$, ........,

$x_{10} + 20$ is ......

$x_1$, $x_2$, $x_3$, ....... $x_{10}$ పరిశీలనల యొక్క అంకమధ్యమము 30, అయిన $x_1 + 2$, $x_2 + 4$, $x_3 + 6$, ........, $x_{10} + 20$ పరిశీలనల యొక్క అంకమధ్యమము

(1) 42

(2) 39

(3) 40

(4) 41

**114.** The area of rectangular plot is 1875 sq. m. If its length is 3 times its breadth, then the perimeter of plot is (in metres)

ఒక దీర్ఘ చతురస్రాకారపు ఇంటి స్థలము యొక్క వైశాల్యము 1875 చ.మీ. దాని యొక్క పొడవు, వెడల్పునకు 3 రెట్లు అయిన ఆ ఇంటి స్థలము యొక్క చుట్టుకొలత (మీటర్లలో)

(1) 200

(2) 100

(3) 1000

(4) 625



www.sakshieducation.com

www.sakshieducation.com



## Part - IV(b) : Methodology

**115.** A student generalizes that "If the last digit of a number is 0, 2, 4, 6, or 8, then that number is divisible by 2", the Academic standard attained by the student falls under ....

(1) Reasoning - proof
(2) Problem solving
(3) Communication
(4) Representation-visualisation

విద్యార్థి ఒక సంఖ్యలోని చివరి అంకె 0, 2, 4, 6 లేదా 8 ఉన్న, ఆ సంఖ్య 2 చే నిశ్శేషంగా భాగింపబడుతుందని సాధారణీకరిస్తే ఆ విద్యార్థి ఈ విద్యా ప్రమాణం సాధించినట్లువుతుంది.

(1) కారణాలు చెప్పడం - నిరూపణలు చేయడం
(2) సమస్యా సాధన
(3) వ్యక్తపరచడం
(4) ప్రాతినిధ్య పరచడం - దృశ్యీకరించడం

**116.** According to the Piaget's cognitive development, the stage in which the learner understands the law of conservation is ....

(1) Sensory- motor stage
(2) Formal operational stage
(3) Concrete operational stage
(4) Pre-operational stage

పియాజె సంజ్ఞానాత్మక వికాసదశలలో అభ్యాసకుడు బహురూప నిత్యత్వ నియమము అవగాహన చేసుకొనే దశ

(1) ఇంద్రియ చాలక దశ
(2) నియత ప్రచాలక దశ
(3) మూర్త ప్రచాలక దశ
(4) పూర్వ ప్రచాలక దశ

**117.** The teaching method which helps in proving geometrical theorems with reasoning is ....

(1) Deductive method
(2) Project method
(3) Analysis method
(4) Inductive method

తగు కారణాలతో జ్యామితీయ సిద్ధాంతాల నిరూపణ చేయడానికి దోహదపడే బోధనా పద్ధతి

(1) నిగమన పద్ధతి
(2) ప్రకల్పన పద్ధతి
(3) విశ్లేషణ పద్ధతి
(4) ఆగమన పద్ధతి

**118.** $a \div b = c, c \times b = a \; \forall \; a, b, c \in N$,
then the type of concepts involved in this is ....

(1) Concrete concepts
(2) Conjunctive concepts
(3) Disjunctive concepts
(4) Relational concepts

$a \div b = c, c \times b = a \; \forall \; a, b, c \in N$

అయితే దీనిలో ఇమిడియున్న భావనల రకం

(1) మూర్త భావనలు
(2) సంయోజక భావనలు
(3) వియోజక భావనలు
(4) సంబంధిత భావనలు



www.sakshieducation.com

www.sakshieducation.com

Booklet Code **B**

**119.** The most appropriate teaching material used by the teacher in teaching of 'decimal fractions' to the student is .......

(1) Bulliten Board

(2) Fraction disc

(3) Grid paper

(4) Black Board

విద్యార్థులకు 'దశాంశ భిన్నాలు' బోధించేటప్పుడు ఉపాధ్యాయుడు ఉపయోగించు మిక్కిలి అనువైన బోధనా సామగ్రి

(1) బులిటన్ బోర్డ్

(2) భిన్నాల చక్రం

(3) గ్రిడ్ పేపర్

(4) నల్ల బల్ల

**120.** The concepts of mathematics are in hierarchical order. If a student does not have the basic concepts, then the corrective measure to be taken up by the teacher to make the student move forward in learning is ....

(1) To prepare special learning material.

(2) To diagnose the learning difficulties.

(3) To teach along with other students.

(4) To diagnose and take up remedial teaching.

గణితంలో భావనలు అనుక్రమంలో ఉంటాయి. విద్యార్థికి ప్రాథమిక భావనల పట్ల సరైన అవగాహన లేకుంటే అభ్యసనంలో ఆ విద్యార్థి పురోగమించడానికి గణితోపాధ్యాయునిగా తీసుకోవలసిన దిద్దుబాటు చర్య

(1) ప్రత్యేక అభ్యసన సామగ్రిని రూపకల్పన చేయడం.

(2) అభ్యసన లోపాలను నిర్ధారణ చేయడం.

(3) అందరి విద్యార్థులతో పాటు బోధించడం.

(4) లోపనిర్ధారణ చేసి నివారణాత్మక బోధన గావించడం.



www.sakshieducation.com

www.sakshieducation.com

Booklet Code **B**

## Part - V(a) : Environmental Studies - Content

**121.** This is not a pulse crop
(1) Black gram
(2) Pea
(3) Ground nut
(4) Ragi

ఇది పప్పుధాన్యాల పంట కాదు.
(1) మినుములు
(2) బఠాణీ
(3) వేరుశనగ
(4) రాగులు (తైదలు)

**122.** This is rich in proteins
(1) Wheat
(2) Rice
(3) Red gram
(4) Maize

దీనిలో ప్రోటీన్‌లు అధికంగా వుంటాయి.
(1) గోధుమలు
(2) బియ్యం
(3) కందులు
(4) మొక్కజొన్నలు

**123.** Number of Pre-molars normally found in adult human beings

సాధారణ మానవుని నోటిలో గల అగ్రచర్వణకాల (నములు దంతాల) సంఖ్య
(1) 8
(2) 2
(3) 4
(4) 6

**124.** Liquids are measured in these units.
(1) Square meters
(2) Litres
(3) Meters
(4) Grams

ద్రవాలను ఈ ప్రమాణాలలో కొలుస్తారు.
(1) చదరపు మీటర్‌లు
(2) లీటర్లు
(3) మీటర్లు
(4) గ్రామ్‌లు

**125.** The largest flower is seen in ......
(1) Lotus
(2) Passiflora
(3) Rafflesia
(4) Sunflower

అతి పెద్ద పుష్పం
(1) తామర
(2) పాసిఫ్లోరా
(3) రఫ్లేషియా
(4) సన్‌ఫ్లవర్

**126.** Dust and smoke particles present in the air can cause this disease in human beings.
(1) Gastritis
(2) Bronchitis
(3) Arthritis
(4) Anaemia

గాలిలో ఉండే ధూళి మరియు పొగ రేణువుల వలన మానవులలో కలిగే వ్యాధి
(1) గ్యాస్ట్రైటిస్
(2) బ్రాంకైటిస్
(3) ఆర్థ్రైటిస్
(4) ఎనిమియా



www.sakshieducation.com

Booklet Code **B**

**127.** The layer nearest to the Earth surface is .....
(1) Exosphere
(2) Troposphere
(3) Stratosphere
(4) Mesosphere

భూమికి అతి దగ్గరగా ఉన్న పొర
(1) ఎక్సో ఆవరణం
(2) ట్రోపో ఆవరణం
(3) స్ట్రాటో ఆవరణం
(4) మెసో ఆవరణం

**128.** These energies never get exhausted.
(1) Wind, sunlight
(2) Kerosene, wind, water
(3) Coal, sunlight, wind
(4) Natural gas, water

ఈ శక్తివనరులు ఎప్పటికీ తరిగిపోవు.
(1) గాలి, సూర్యకాంతి
(2) కిరోసిన్, గాలి, నీరు
(3) బొగ్గు, సూర్యకాంతి, గాలి
(4) సహజ వాయువు, నీరు

**129.** Falaknuma Palace built by the .....
(1) Salarjung - III
(2) Quli Qutub Shah
(3) Mir Osman Ali Khan
(4) Sir Viquar-ul-Umra

ఫలక్ నుమా పాలెస్‌ను నిర్మించినది.
(1) మూడవ సాలార్‌జంగ్
(2) కులీ కుతుబ్ షా
(3) మీర్ ఉస్మాన్ అలీఖాన్
(4) సర్ వికార్ ఉల్-ఉమ్రా

**130.** On the basis of area the country that is smaller than India.
(1) Canada
(2) Brazil
(3) Australia
(4) Argentina

వైశాల్యపరంగా భారతదేశం కంటే చిన్న దేశం.
(1) కెనడా
(2) బ్రెజిల్
(3) ఆస్ట్రేలియా
(4) అర్జెంటినా

**131.** Children are not having the following right.
(1) Right to protection from wars.
(2) Right to survival.
(3) Right to be honoured.
(4) Right to employment.

కింది వాటిలో బాలలు పొందలేని హక్కు
(1) యుద్ధం నుండి రక్షణ పొందే హక్కు
(2) జీవించే హక్కు
(3) గౌరవాన్ని పొందే హక్కు
(4) ఉపాధి పొందే హక్కు

**132.** Chairman of the Drafting Committee of Indian Constitution.
(1) Jawaharlal Nehru
(2) Dr. Rajendra Prasad
(3) Dr. B.R. Ambedkar
(4) K.M. Munshi

భారత రాజ్యాంగ రచనా సంఘం అధ్యక్షుడు
(1) జవహర్‌లాల్ నెహ్రూ
(2) డాక్టర్ రాజేంద్రప్రసాద్
(3) డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్
(4) కె.యం. మున్షి

Booklet Code **B**

**133.** In human beings, peripheral nervous system consists of .....
(1) Cranial nerves and spinal nerves.
(2) Brain & cranial nerves
(3) Spinal cord and spinal nerves.
(4) Brain and spinal cord.

మానవుని పరిధీయ నాడీవ్యవస్థలో ఇవి ఉంటాయి.
(1) కపాలనాడులు & వెన్నునాడులు
(2) మెదడు & కపాలనాడులు
(3) వెన్నుపాము & వెన్నునాడులు
(4) మెదడు & వెన్నుపాము

**134.** 'Pistil' belongs to this part of a flower.
(1) Gynoecium
(2) Calyx
(3) Corolla
(4) Androecium

'ఫలదళం' పుష్పం యొక్క ఈ భాగానికి చెందినది.
(1) అండకోశం
(2) రక్షక పత్రావళి
(3) ఆకర్షక పత్రావళి
(4) కేసరావళి

**135.** This gland doesn't secrete digestive enzymes
(1) Pancreas
(2) Salivary glands
(3) Gastric glands
(4) Liver

ఈ గ్రంథి జీర్ణ ఎంజైములను స్రవించదు.
(1) క్లోమం
(2) లాలాజల గ్రంథులు
(3) జఠర గ్రంథులు
(4) కాలేయం

**136.** The disease 'Scurvy' in human beings is caused due to the deficiency of .....
(1) Folic acid
(2) Riboflavin
(3) Calciferol
(4) Ascorbic acid

మానవునిలో 'స్కర్వి' వ్యాధి దీని లోపం వల్ల వస్తుంది.
(1) ఫోలికామ్లం
(2) రిబోఫ్లావిన్
(3) కాల్సిఫెరాల్
(4) ఆస్కార్బికామ్లం

**137.** Deoxygenated blood is collected into this chamber of human heart from the body parts.
(1) Right ventricle
(2) Left atrium
(3) Right atrium
(4) Left ventricle

మానవుని శరీర భాగాలనుండి హృదయం (గుండె) లోని ఈ గదిలోనికి ఆమ్లజని రహిత రక్తం చేరుతుంది.
(1) కుడి జఠరిక
(2) ఎడమ కర్ణిక
(3) కుడి కర్ణిక
(4) ఎడమ జఠరిక

**138.** The factors essential for photosynthesis are .....
(1) $CO_2$, Starch, Chlorophyll, Sunlight.
(2) $CO_2$, $H_2O$, Chlorophyll, Sunlight.
(3) $CO_2$, $O_2$, Chlorophyll, Sunlight.
(4) Glucose, $CO_2$, Chlorophyll, Sunlight.

కిరణజన్య సంయోగ క్రియకు అవసరమైన కారకాలు
(1) $CO_2$, పిండి పదార్థం, పత్రహరితం, సూర్యకాంతి
(2) $CO_2$, $H_2O$, పత్రహరితం, సూర్యకాంతి
(3) $CO_2$, $O_2$, పత్రహరితం, సూర్యకాంతి
(4) గ్లూకోజ్, $CO_2$, పత్రహరితం, సూర్యకాంతి



www.sakshieducation.com

www.sakshieducation.com

Booklet Code **B**

**139.** The world famous Ellora caves belongs to this period.

(1) Kakatiyas
(2) Guptas
(3) Mauryas
(4) Vijayanagaras

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఎల్లోరా గుహలు వీరి కాలానికి చెందినవి.

(1) కాకతీయులు
(2) గుప్తులు
(3) మౌర్యులు
(4) విజయనగర

**140.** At present the post offices are not providing the following service.

(1) Sending telegrams
(2) Saves money
(3) Life insurance
(4) Post the letters

ప్రస్తుతం పోస్టాఫీసులు ఈ క్రింది సేవలను అందించుట లేదు.

(1) టెలిగ్రామ్ పంపడం
(2) డబ్బు దాచుకోవడం
(3) జీవిత బీమా
(4) ఉత్తరాలను చేరవేయడం

**141.** The Mandal Praja Parishad General body meeting is conducted by .....

(1) Agriculture Officer.
(2) Tahsildar
(3) Mandal Educational Officer.
(4) Mandal Parishad Development Officer.

మండల ప్రజాపరిషత్ జనరల్ బాడి సమావేశాన్ని వీరు నిర్వహిస్తారు.

(1) వ్యవసాయాధికారి
(2) తహసీల్దార్
(3) మండల విద్యాధికారి
(4) మండల పరిషత్ అభివృద్ధి అధికారి

**142.** The author of the 'Bhramarambika Samvadam' .....

(1) Kadukuntla Papa Sastri
(2) Anumula Venkata Subrahmanya Sastri
(3) Pavuram Rangacharyulu
(4) Bahiri Gopala Rao

'భ్రమరాంబికా సంవాదం' గ్రంథకర్త

(1) కడుకుంట్ల పాపశాస్త్రి
(2) అనుముల వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి
(3) పావురం రంగాచార్యులు
(4) బహిరి గోపాలరావు

**143.** Gandipet tank is also known as ....

(1) Osman Sagar
(2) Hussain Sagar
(3) Ali Sagar
(4) Udaya Samudram

గండిపేట చెరువును ఇలా కూడా అంటారు.

(1) ఉస్మాన్ సాగర్
(2) హుస్సేన్ సాగర్
(3) అలీ సాగర్
(4) ఉదయ సముద్రం

**144.** This river does not flow in the Telangana state.

(1) Penna
(2) Pranahitha
(3) Thungabhadra
(4) Kinnerasani

ఈ నది తెలంగాణ రాష్ట్రంలో ప్రవహించదు.

(1) పెన్నా
(2) ప్రాణహిత
(3) తుంగభద్ర
(4) కిన్నెరసాని



www.sakshieducation.com

www.sakshieducation.com

Booklet Code **B**

## Part - V(b) : Methodology

**145.** This specification belongs to "application".

(1) Detect errors in a wrong statement.

(2) Recognise facts, concepts, etc.

(3) Draw inference from the relevent facts or data.

(4) Classify items as per the selected criteria.

ఈ స్పష్టీకరణం 'వినియోగా'నికి చెందినది.

(1) ఇవ్వబడిన వక్తవ్యం (statement) లో దోషాలను గుర్తించుట.

(2) వాస్తవాలను, భావనలను మొ॥ గుర్తించడం.

(3) సంబంధిత వాస్తవాలు లేదా దత్తాంశాల నుండి ముగింపును రాబట్టడం.

(4) ఎన్నుకున్న లక్షణాల ఆధారంగా అంశాలను వర్గీకరించుట.

**146.** This is not one of the principles of curriculum construction.

(1) Principle of elasticity.

(2) Principle of activity.

(3) Principle of creativity.

(4) Principle of teacher centredness.

ఇది విద్యా ప్రణాళిక నిర్మాణం యొక్క సూత్రం/నియమం కాదు.

(1) నమ్యత నియమం

(2) కృత్య నియమం

(3) సృజనాత్మక నియమం

(4) ఉపాధ్యాయ-కేంద్రీకృత నియమం

**147.** Find the incorrect statement about aims and objectives of Science teaching.

(1) Aim involves all-round development of an individual which is beyond the scope of the school, where as objective is specific, immediate and visible change brought in a learner during an instructional hour.

(2) Aim is a distant goal, while objective is a short-term goal which is meaningful, clear and precisely defined.

(3) Objectives come from aim whose attainments are steps towards achievement of educational aim.

(4) Aim can be achieved at a short-time with hard work without breaking aim into objectives.

విజ్ఞాన శాస్త్ర బోధన ఉద్దేశ్యాలు మరియు లక్ష్యాలకు సంబంధించి సరికానిది.

(1) ఉద్దేశ్యం వ్యక్తియొక్క సమగ్ర వికాసానికి సంబంధించినదై పాఠశాల పరిధికి మించినదై ఉండగా, లక్ష్యం స్పష్టమైనదై, వెంటనే సాధించబడగలిగేదై విద్యార్థిలో గమనించదగిన మార్పును ఒక పీరియడ్‌లో తేగలిగేదై వుంటుంది.

(2) ఉద్దేశ్యం దీర్ఘకాలంలో సాధించబడేది కాగా, లక్ష్యం సమీపకాలంలో సాధించబడగల్గేది, అర్థవంతమైనది, స్పష్టమైనది మరియు నిర్దిష్టంగా నిర్వచించబడినది అయివుంటుంది.

(3) లక్ష్యాలు, ఉద్దేశ్యం నుండి రూపొందించబడి, వాటి సాధన ఉద్దేశ్య ప్రాప్తికి సోపానాలుగా పనిచేస్తాయి.

(4) ఉద్దేశ్యం, లక్ష్యాలుగా విభజించబడకుండానే స్వల్పకాలంలో అధికకృషితో సాధించడానికి వీలవుతుంది.

www.sakshieducation.com



www.sakshieducation.com

Booklet Code **B**

**148.** Recently Education department introduced this for strengthening the teaching learning process.
(1) Extension classes
(2) Digital classes
(3) Library classes
(4) Self learning classes

ఈ మధ్య కాలంలో విద్యాశాఖ బోధనాభ్యసన ప్రక్రియలను బలోపేతం చేయడానికి ప్రవేశ పెట్టినది.
(1) విస్తరణ తరగతులు
(2) డిజిటల్ తరగతులు
(3) గ్రంథాలయ తరగతులు
(4) స్వీయ అభ్యసన తరగతులు

**149.** This method is useful for handling the lesson 'Gems of Clay'.
(1) Question and Answer method.
(2) Lecture method.
(3) Story telling method.
(4) Field study.

'మట్టిలో వేసిన మాణిక్యాలు' అనే పాఠాన్ని బోధించుటకు ఉపయోగించే పద్ధతి
(1) ప్రశ్నోత్తర పద్ధతి
(2) ఉపన్యాస పద్ధతి
(3) కథా పద్ధతి
(4) క్షేత్ర అధ్యయనం

**150.** Teaching learning process always should be focused on .....
(1) School centred
(2) Subject centred
(3) Teacher centred
(4) Student centred

బోధనాభ్యసన విధానంలో ఎల్లప్పుడూ దీనిపై దృష్టి కేంద్రీకరించాలి.
(1) పాఠశాల కేంద్రంగా
(2) సబ్జక్టు కేంద్రంగా
(3) ఉపాధ్యాయ కేంద్రంగా
(4) విద్యార్థి కేంద్రంగా

www.sakshieducation.com